ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 26.11.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ శంషాబాద్ లోని ఏరోపార్క్ సెజ్ లో ఈ రోజు సఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజన్ సర్వీసెస్ ఇండియా సదుపాయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించారు.

2. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల తొలివిడత నోటిఫికేషన్ రేపు విడుదల అవుతుంది. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగుతాయి.

3. అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ నిలిచేలా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

4. ఈరోజు దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

------------------------------

**SAESI**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు హైదరాబాద్‌లో సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా-SAESI సౌకర్యాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, విస్తరిస్తున్న ప్రపంచ విమానయాన మార్కెట్‌లో భారతదేశం ఒక భాగమవుతోందని అన్నారు. భారతదేశం పెట్టుబడులు, ఆవిష్కరణలను స్వాగతిస్తుందని, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక-PLI పథకాల వల్ల ప్రపంచస్థాయి కంపెనీలు భారతదేశాన్ని తమ గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయని ఆయన అన్నారు.

**బైట్- PM మోడీ**

**ఎస్ఎస్డీ**

------------------------

**Add PM- SAFRAN:**

శంషాబాద్ సమీపంలోని GMR ఏరోపార్క్ సెజ్ లో ప్రముఖ ఫ్రాన్స్ సంస్థ - సఫ్రాన్ (Safran) ఏర్పాటు చేసిన LEAP ఇంజిన్ Maintenance, Repair, Overhaul - MRO సెంటర్ లో ఎయిర్ బస్, బోయింగ్ ఇంజన్ల ఓవర్ హాల్ చేస్తారు. 13 వందల్ కోట్ల రూపాయిల ఖర్చుతో 45 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటయిన ఈ MRO అత్యాధునిక సదుపాయాలతో దాదాపు వెయ్యి మంది అత్యంత నైపుణ్యం ఉన్న సాంకేతిక సిబ్బంది, ఇంజినీర్లు- వెయ్యిమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని అంచనా. కాగా రఫేల్ విమానాల్లో ఉపయోగించే M88 ఇంజిన్ కోసం ఏర్పాటు చేస్తున్న కొత్త MRO యూనిట్‌కు కూడా పునాదిరాయి వేశారు. దీనివల్ల భారతీయ వాయుసేన, నౌకాదళాలకు ఎంతో ప్రయోయజనం కల్గటంతో పాటు ఆయా రంగాల్లో దేశ స్వావలంబనకు దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బెంగళూరు-హైదరాబాద్ ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్ గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

**(Soundbyte- CM)**

ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి అవసరమైన నైపున్యాల అభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ లో ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతున్నట్లు, టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ లను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసినట్లు ముక్యమంత్రి చెప్పారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**MSL**

------------------------

**పంచాయతీ**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల తొలి నోటిఫికేషన్ రేపు విడుదల అవుతుంది. 29 వరకు నామినేషన్ల స్వీకరణ, 30వ తేదీన పరిశీలన, వచ్చేనెల 11వ తేదీన తొలి విడత ఎన్నికలు జరుగుతాయి. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిన్న షెడ్యూల్ విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని ఎన్నికల షెడ్యూలు, నిర్వహణ ప్రక్రియను వెల్లడించారు. రాష్ట్రంలో వచ్చేనెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్, అదే రోజు రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడితో పాటు ఉప సర్పంచి ఎన్నికను సైతం అదేరోజు నిర్వహిస్తారు. షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 564 మండలాల్లో 12వేల 728 పంచాయతీలు, 1లక్షా 12వేల 242 వార్డులకు జరిగే ఎన్నికల్లో మొత్తం 1కోటి 66లక్షల 55వేల 186 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు.

**జీఎస్**

------------------------

**నార్త్ ఈస్ట్ కనెక్ట్**

హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ రెండవ దశ, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిన్న సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ కేవలం సాంస్కృతిక మార్పిడిని మాత్రమే కాకుండా, వికసిత్ భారత్ విస్తృత జాతీయ దృక్పథానికి అర్థవంతమైన సహకారాన్ని సూచిస్తుందని అన్నారు. తెలంగాణలోని టి-హబ్, వి-హబ్ వంటి సంస్థలు స్టార్టప్‌లను ప్రోత్సహించగలవని, ఉద్యోగాలను సృష్టించగలవని, రెండు ప్రాంతాలలోని యువతకు ప్రయోజనం చేకూర్చే వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను నిర్మించగలవని గవర్నర్ అన్నారు.

**ఎస్ఎస్డీ**

------------------------

**రేవంత్**

అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ నిలిచేలా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిలవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చేనెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న సమ్మిట్‌కు సంబంధించి బ్రాండింగ్‌పై తన నివాసంలో నిన్న రాత్రి ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి వివిధ సంస్థలు రూపొందించిన ప్రచార చిత్రాలు, వీడియోలను ముఖ్యమంత్రి వీక్షించి పలు మార్పులు చేర్పులు సూచించారు.

**డెస్క్**

-------------------------

**రాజ్యాంగ దివస్**

దేశవ్యాప్తంగా ఈరోజు రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రధాన కార్యక్రమం న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ, భారత పార్లమెంట్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని నొక్కి చెప్పారు.

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఇది మన ప్రజాస్వామ్యానికి ఆత్మగా ఉండే సజీవ పవిత్ర పత్రం అని అన్నారు.

ఇటు.. రాష్ట్రంలో కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో జరుపుకుంటున్నారు.

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు వివిధ సంఘాలు, విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**జీఎస్ & జిల్లాలు**

--------------------------

**రాజ్యాంగం**

హైదరాబాద్ నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు, అలాగే, వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర సమాచార బ్యూరో ఏర్పాటు చేసిన అరుదైన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఎంపీ లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, మన గణతంత్రానికి 80 ఏళ్లు అవుతున్నాయని తెలిపారు.

**పీటీసీ - హైదరాబాద్**

--------------------------

**AIR రాజ్యాంగ దినోత్సవం:**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి భారత రాజ్యాంగ విశిష్టతను గుర్తుచేసుకున్నారు. ఆకాశ్వాణి క్లస్టర్ హెడ్, DDG ఇంజినీరింగ్, బానొత్ హరి సింగ్, ప్రాంతీయ వార్తా విభాగం హెడ్ M S మహేశ్, ప్రోగ్రామ్ హెడ్ S రమేశ్, పలువురు అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఎంఎస్ఎల్**

--------------------------------

**ఈటల**

తన పార్లమెంటు పరిధిలోని మేడ్చల్, రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజీలకు ఖేలో ఇండియా పథకం కింద క్రీడా మౌలిక సదుపాయాల కల్పన కొరకు 5 కోట్ల రూపాయల చొప్పున మంజూరు చేయాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర యువజన,క్రీడా, కార్మిక శాఖ మంత్రి మన్సుక్ మాండవీయకు వినతిపత్రం సమర్పించారు. నిన్న ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఈటల రాజేందర్ కు వచ్చే బడ్జెట్ లో అవసరమైన నిధులు కేటాయిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

**పీఎస్**

-----------------------------

**జూ పార్క్**

హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్కి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. ఈ సర్టిఫికేషన్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. నెహ్రూ జులాజికల్ క్యూరేటర్ వసంతకు నిన్న సచివాలయంలో అందజేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ వరుసగా ఆరు సంవత్సరాలు ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొట్టమొదటి జూ అని మంత్రికి జూ ముఖ్య అధికారి వసంత తెలిపారు.

**పీఎస్**

------------------------

**జూపల్లి**

హైదరాబాద్ మహానగర అపురూపమైన చరిత్రను, వాస్తు నిర్మాణ వైభవాన్ని, ఉజ్వలమైన స్ఫూర్తిని అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించడానికి హైదరాబాద్ హెరిటేజ్ రన్ -2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. తారామతి బారామరిలో నిన్న జరిగిన కార్యక్రమంలో వివరాలను మంత్రి వెల్లడించారు. వచ్చే ఫిబ్రవరి 1, న జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా.. 21కే హాఫ్ మారథాన్ చార్మినార్ వద్ద మొదలై కుతుబ్ షాహీ సమాధుల వద్ద ముగుస్తుంది. 5కే, 10కే రన్ కుతుబ్ షాహీ సమాధుల వద్ద ప్రారంభమై అక్కడే ముగుస్తుంది.

**జీఎస్**

--------------------------------

**గుమ్మడి**

వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేచ్చి వారిని అన్ని విధాల ఆదుకోవాలని మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా దమ్మాయిగూడెంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ వార్షికోత్సవ సభలో గుమ్మడి నరసయ్య

మాట్లాడుతూ, తెలంగాణలో 50శాతం వ్యవసాయ కార్మికులున్నారని, ప్రభుత్వం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేసి వారిని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

**పీటీసీ - ఖమ్మం**

------------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 128వ సంచిక. ఈ కార్యక్రమానికి సంబంధించి తమ ఆలోచనలను, సూచనలను ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800, నరేంద్ర మోడీ యాప్ లేదా మైగవ్ ఓపెన్ ఫోరం ద్వారా ఆన్‌లైన్‌లో పంచుకోవచ్చు. ప్రజలు – 1-9-2-2 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి, SMSలో వచ్చిన లింక్‌ను అనుసరించి ప్రధానమంత్రికి నేరుగా తమ సూచనలను ఈ నెల 28వ తేదీ వరకు తెలియజేయవచ్చు.

**NSD**

----------------------------